RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 18 మంగళవారం సంపుటి : 28 సంచిక : 146



## వైకాపా కు మాజీ మంత్రి శిద్దా రాజీనామా

2లో

# ఎంపీ మాగుంట కు అఖండ స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

## - బైక్ ర్యాలీ తో స్వాగతం






అగ్ని న్యూస్,మార్కాపురం: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా మార్కాపురం వచ్చిన సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సెంటర్ నుండి మాగుంట కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి , యువ నాయకులు కందుల విఙ్ఞేశ్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలపై మాగుంట నాయకత్వంలో కందుల నారాయణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలోకి రావడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి, సూర పరమేష్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త వెన్న పోల్ రెడ్డి ,రాక్వెల్ పాఠశాల చైర్మన్ నాగార్జున రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులారెడ్డి,మాజీ ఏఎంసీచైర్మన్ కాకర్ల శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు మౌలాలి, నాలి కొండయ్య యాదవ్, కొప్పుల శ్రీను, పిన్నిక శివ ,మాలపాటి వెంకటరెడ్డి, గొల్లమారి నాసార్ రెడ్డి, జంకె రమణారెడ్డి, చాగంటి సుబ్బారెడ్డి, చిట్యాల శేఖర్ రెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

### - వైసీపీ రెచ్చగొట్టే మాటలను నమ్మొద్దు

### - టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో టిడిపి కూటమి శ్రేణులతో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్ఇస్తానని తెలిపారు.ఓటమి చెందామని కార్యకర్తలు అధైర్యపడొద్దని యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజల కోసమే పని చేస్తానని. ప్రతి కార్యకర్త తలేత్తుకు బతికేలా చేస్తానని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి గుంట నక్కలు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంబిస్తారని

2లో

## త్వరలోనే మార్కాపురం జిల్లా

### - ఎంపీ మాగుంట



అగ్ని న్యూస్,మార్కాపురం: ఒంగోలు ఎంపీగా గెలిచిన తర్వాత మొదటి సారిగా మార్కాపురం పట్టణానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ప్రకారం మార్కాపురం ప్రత్యేక జిల్లా తథ్యమని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాలో కలిసేలా ప్రయత్నిస్తామన్నారు.

2లో

## మాగుంటను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తర్వాత మాగుంట శ్రీనివాసులురెడ్డి మొదటిసారిగా మార్కాపురం నియోజకవర్గానికి మొదటి సారి వచ్చారు.మాగుంట శ్రీనివాసులురెడ్డిని మాజీ ఎయంసీ చైర్మన్ లు డీవీ కృష్ణారెడ్డి,కాకర్ల శ్రీనివాసులు యాదవ్, టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వైకాపా కు మాజీ మంత్రి శిద్దా రాజీనామా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా కు చెందిన మాజీ మంత్రి, సీనియర్ నాయకులు శిద్దా రాఘవరావు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి రాజీనామా చేశారు. త్వరలోనే భవిష్యత్తు రాజకీయాలపై నిర్ణయం ప్రకటిస్తానని ప్రకటించారు. బహుశా ఒకటి రెండు రోజుల్లో స్వంత గూటికి చేరే అవకాశం ఉందని ఆయన అనుచరులు తెలిపారు .

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

మొదటి పేజి తరువాయి


దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలోనే మార్కాపురం జిల్లా

### - ఎంపీ మాగుంట

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి శ్రేణులు విజయం చారిత్రాత్మకం అని ఒంగోలు ఎంపీ మాగుంట వ్యాఖ్యానించారు.తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రజలు తహతహ లాడారని అభిప్రాయం వ్యక్తం చేశారు.దృఢమైన దీక్షతో అన్ని వర్గాల ప్రజలు కసితో ఓటు వేశారు అని అన్నారు.ఇదే ఒరవడి 2029 ఎన్నికల్లోనూ జరుగుతుంది అన్నారు.గత ఐదేళ్లు జగన్ మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అని విమర్శించారు.విలేకరుల సమావేశం లో టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, తాళ్ళపల్లి సత్యనారాయణ, డాక్టర్ మౌలాలి పాల్గొన్నారు.



## తిరుమలకు కాలినడకన వెళ్తున్న కార్యకర్తలను అభినందించిన కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులుగా కందుల నారాయణరెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ నేపథ్యంలో మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట గ్రామానికి చెందిన పదిమంది తెలుగుదేశం కార్యకర్తలు తమ మొక్కును చెల్లించుటకై తిరుమల శ్రీవారి దర్శనానికి నాగరాజుకుంట గ్రామం నుండి తిరుమలకు కాలినడకన వెళుతున్న నేపథ్యంలో మార్గమధ్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని వెంకటగిరి వద్ద మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వారిని కలసి కుశల ప్రశ్నలు వేసి ప్రశంసించారు. కలిసిన వారిలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కుందూరు కాశిరెడ్డి తదితరులు ఉన్నారు.



## సామాన్యుడు కాదు అసామాన్యుడు !

### - 10 లక్షల మందికి ఆయనను ఫాలో అవుతారు..!!

అగ్ని న్యూస్,మహారాష్ట్ర: ప్రధాని నరేంద్రమోడీ పక్కన కాలికి చెప్పులు లేకుండా, ఇస్త్రీ కూడా లేని ఖాదీ చొక్కా, టోపితో నడుస్తున్న వ్యక్తి ఎవరో తెలుసా? రైతో, మరో సామాన్యు డో కాదు! అతడొక అసామాన్య వ్యక్తి! ఆయన పేరు డాక్టర్ సంభాజి భిడే ! అణు భౌతికశాస్త్రం లో గోల్డ్ మెడలిస్ట్! పూణేలోని అత్యంత ప్రసిద్ధి చెందిన ఫెర్గ్యుసన్ కాలేజిలో ప్రొఫెసర్ గా పనిచేశాడు! 100 కు పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచు కోవడమే గాక,67 మంది డాక్టరేట్,పోస్ట్ డాక్టరేట్ పట్టాలు పొందేందుకు రీసెర్చ్ లో వారికి మార్గనిర్దేశనం చేశారు. నాసా, పెంటగాన్ ల సలహా మండలి సభ్యుడిగా పనిచేసిన ఏకైక భారతీయుడు ! ప్రస్తుతం సంఘసేవ లో తన పూర్తి సమయాన్ని వినియోగిస్తున్న ఈయనను మహారాష్ట్రలో 10 లక్షల మంది యువకులు అనుసరిస్తున్నారు! తాను మరణించే వరకు, తన శేషజీవితాన్ని దేశసేవకే అంకితం చేయాలన్నది ఆయన ఉదాత్త ఆశయం! తెల్లని ఖాదీ వస్త్రాలతో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంత దూరమైనా కాలి నడకకే ఆయన ప్రాధాన్యత నిస్తారు!.మాతృదేశ సేవకు అంకితమైన ఈ గొప్ప వ్యక్తి గురించి నేటి కాలపు యువత తెలుసుకోవడం ఎంతో ముఖ్యం!!ఈ పోస్ట్ ని అందరికీ ఫార్వర్డ్ చేయమంటూ జెఆర్డీ టాటా వంటి గొప్ప వ్యక్తి తన టైం లైన్ లో డాక్టర్ సంభాజి భిడే గురించి పోస్టు చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# 19న వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



అగ్ని న్యూస్, అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అధ్యక్ష తన ఈ నెల 19న  ఉదయం 10.30 గంటలకు వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలతోసహా ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరినీ కూడా ఆహ్వానించారు. వీరితో పాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీ చేసిన అభ్యర్థులను కూడా ఆహ్వానించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# మంత్రి డోలా ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ పి



అగ్ని న్యూస్, ఒంగోలు: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోలా బాల వీరాంజనేయస్వామి ని జిల్లా ఎస్పి సుమిత్ గరుడ్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లా శాంతి భద్రతల విషయం చర్చించారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి పోలీసులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని మంత్రి డోలా, ఎస్పీ కి సూచించారు.

# అట్టహాసంగా హనుమాన్ శోభాయాత్ర

## - కాషాయ మయమైన ఒంగోలు
## - పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల












అగ్ని న్యూస్, ఒంగోలు: హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగినది. సంతపేట శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు 20 అడుగుల ఎత్తైన హనుమాన్ మూర్తికి హారతి ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శోభాయాత్రలో దామచర్ల బైక్ పై పాల్గొన్నారు. వేలాదిగా వచ్చిన హిందువులు కాషాయ జెండాలు పట్టుకొని జైశ్రీరామ్ నినాదాలు చేశారు. వీరాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర సంతపేట నాటు బాబురావు పార్క్, నెల్లూరు బస్టాండ్, ట్రంక్ రోడ్ మీదుగా.. అద్దంకి బస్టాండ్, మంగమూరు రోడ్డు, గాయత్రి మందిరం, చిట్టి ఆంజనేయ స్వామి దేవస్థానం, రాజా పానగల్ రోడ్స్ మీదుగా కేశవ స్వామి పేట చేరుకొన్నది.

ఈ కార్యక్రమానికి జిల్లా ధర్మాచార్య ప్రముఖ్ భైరవేశ్వరానంద స్వామి ఆహ్వానం మేరకు వివిధ ఆధ్యాత్మిక పీఠాలకు చెందిన స్వామీజీలు నాగ సాధువులైన అరుణాచలం రుద్రాక్ష స్వామి, శివ రుద్ర మౌన స్వామి, అభినవ కళ్యాణ భారతి స్వామి, సత్యనారాయణ స్వామి, శ్రీనివాసానంద స్వామి, సాంబశివానంద స్వామి, త్యాగరాజానంద స్వామి, శుభోదయానంద స్వామి, రాజయ్య స్వామి, మురళీ గురూజీలు విచ్చేశారు. స్వామీజీలు మాట్లాడుతూ హిందువులు మరింతగ జాగృతమయ్యేలా విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ కార్యకర్తలు నిర్వహించారని ఆశీస్సులు అందించారు. శోభయాత్ర మొత్తం రహదారులన్నీ కాషాయమైనవి. మహిళలు యువతలు సైతం బైక్ ల పై పాల్గొని హిందూ సంఘటనను బలోపేతం చేశారు. పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది శోభాయాత్ర శాంతియుతంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ ప్రకాశం జిల్లా బాధ్యులు అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జున రావు, కార్యదర్శి ఇనమనమెల్లూరి సీతారామయ్య, సహ కార్యదర్శి ఈమని బలరాం, బజరంగ్ దళ్ ప్రముఖ్ గడ్డం శ్రీనివాస రావు, మఠంపల్లి దుర్గేష్, ప్రాంత సత్సంగ ప్రముఖ్ సోమా సుబ్బారావు, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం తదితర విశ్వహిందూ పరిషత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## ఎంపీ మాగుంట ను కలిసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, మార్కాపురం: ఒంగోలు ఎంపీగా విజయం సాధించిన తర్వాత మొదటిసారిగా మార్కాపురం విచ్చేసిన మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, స్థానిక బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చా కృష్ణారావు,ఇతర నాయకులు ,ఎంపీని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మార్కాపురం ప్రాంతంలోని కొన్ని సమస్యలు ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ నాయకులు పైడిమర్రి రామచంద్ర, మిరియాల వాసవి తదితరులు ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



అగ్ని న్యూస్,కొమరోలు: ముస్లింలు  త్యాగనిరతి గా భావించే బక్రీద్ పర్వదినాన్ని కొమరోలు లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకే పట్టణంలోని ముస్లింలు కొమరోలు లోని పెద్ద మసీదు వద్దకు చేరుకొని, అక్కడ నుండి మెయిన్ రోడ్డుకు చేరుకున్నారు. అల్లా నామ స్మరణ చేసుకుంటూ ర్యాలీగా గ్రామానికి దక్షిణంవైపు నున్న ఈద్గా వద్దకు చేరుకొన్నారు.ప్రార్థనా స్థలానికి వందల సంఖ్యలో చేరుకొన్న ముస్లింలు క్రమ శిక్షణతో,ముస్లిం సాంప్రదాయ సిద్ధంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసారు.మత పెద్ద షఫీ ఉల్లా బక్రీద్ పర్వదిన ప్రాధాన్యతను గురించి వివరించారు.ముస్లింలుఖుర్బానీ కార్యక్రమం ఆవశ్యకతను  తెలుసుకొనే విధంగా  వారికి పూర్తి అవగాహన కల్పించారు.ఆయన ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహింప జేసి తదుపరి ఉమ్మడి దువా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ,సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రార్థనలు అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనాలు  చేసుకుంటూ ఆనందోత్సాహాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు అందరూ బీదలకు శక్తికొలది దాన ధర్మాలు చేసారు. అక్కడినుండి ఇళ్లకు వెళ్లి పలువురు ఖుర్బానీ కార్యక్రమాన్ని నిర్వహించారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)